
నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ అంబేద్కర్


నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న అధికారులు


వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న వీసం రామకృష్ణ


కోటవురట్లలో జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఆకాశం నిండా మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, నాయకులు


ఎస్.రాయవరంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న అధికారులు

నక్కపల్లి: గణతంత్రదినోత్సవాన్ని మండలంలో వాడవాడలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాసరావు పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ విభీషణ్‌రావు, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏవో ఉమాప్రసాద్, పంచాయతీ కార్యాలయం వద్ద ఈవోపీఆర్‌డీ సత్యనారాయణ కేజీబీవీ వద్ద ప్రత్యేకాధికారి సలీమా, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్‌ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి కుంచం నరేష్, డిప్యూటీ తహసీల్దార్ నీరజ, కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ నేతల రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు తదితరులు పాల్గొన్నారు. మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ కాసులమ్మలు పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ ఏనుగుపల్లిరత్నం, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, సర్పంచ్‌లు నేతల రత్నకుమారి, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి పొడగట్ల పాపారావు, కర్రిబాబ్జి, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.


జంపపాలెం జెడ్పీ హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఉపవిద్యాశాఖాధికారి అప్పారావు

కోటవురట్ల: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు జానకమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, ఎంపీటీసీలు పుక్రీవు సూర్యారావు, వంగలపూడి రాంబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి, ఈవోపీఆర్డీ భానోజీరావు, డీటీ సోమశేఖర్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్‌కుమార్, అడ్డురోడ్డులో నక్కపల్లి సర్కిల్ కార్యాలయంవద్ద సీఐ అప్పన్న జెండా ఎగుర వేశారు. గ్రామాల్లో సచివాలయాలు వద్ద గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్ గాడి అప్పలనరసింహ, భూపతి అప్పారావు, పాలపర్తి పాపారావు, కర్రి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ కార్యాదర్శి కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


యలమంచిలి ప్రభుత్వాస్పత్రిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న వైద్యులు,సిబ్బంది

పాయకరావుపేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, ఎంపీడీవో ఎ.సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారి కె.ఎస్.గాంధీ, నామవరం పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి కె.సుందరీలత, నాయకులు ఇసరపు తాతారావు, పల్లేల లక్ష్మణరావు, కార్యదర్శులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా తన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి దేవవరపు రాజేష్ ఖన్నా, పంచాయతీ సభ్యులు కొప్పిశెట్టి మోహన్, పిరాధి రాజు, లావేటి సన్యాసిరావు పాల్గొన్నారు.

మునగపాక: మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్, రెవెన్యూ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్, పోలీసు స్టేషన్ వద్ద ఏఎస్ఐ మన్మథరావు పతాకావిష్కరణ చేశారు. ఎంఈవో వేణుగోపాలరావు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆడారి కాశీబాబు, ఉమ్మలాడ ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.భాగ్యవతి , మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కె.ఎస్. కొండలరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పీహెచ్‌సీలు వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. వాడనర్సాపురం, దిమిలి పాఠశాలల్లో 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు.


యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అచ్యుతాపురం: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో గణతంత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ బుచ్చి రాజు జెండా వందనం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద నియోజక వర్గ బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు జెండా ఆవిష్కరించారు. కూండ్రపు నాయుడుబాబు తదితరులు పాల్గొన్నారు. మల్లవరం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ పిన్నమరాజు వాసు జెండా ఎగువేశారు.


అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ వద్ద జెండాకు ఎగురవేస్తున్న సీఐ బుచ్చిరాజు

యలమంచిలి రూరల్: దేశంకోసం స్వాతంత్ర్య పోరాటంలో సమిధలుగా మారిన మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, కమిషనర్ కె.ఎ.కొండలరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కార్యాలయాలు,స్వచ్ఛంద సంస్థలు,కార్మిక సంఘాల కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారి డాక్టర్ సుభాష్ జెండా ఎగురవేశారు.జంపపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఉపవిద్యాధికారి పి.అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.హెచ్ శాస్త్రి,పలువురు గ్రామపెద్దలు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఏటికొప్పాక హైస్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు సేనాపతి రాము బహుమతులు అందజేశారు.


రాంబిల్లిలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ భాగ్యవతి


మునగపాక మండల పరిషత్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్


మునగపాక రెవెన్యూ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్


ఏటికొప్పాక హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత సేనాపతి రాము


చినగుమ్ములూరు సచివాలయం వద్ద జెండావందనం చేస్తున్న సర్పంచ్ తదితరులు


పాయకరావుపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పార్వతీ తాతారావు, ఎంపీడీవో సాంబశివరావు


వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న దగ్గుపల్లి సాయిబాబా

క్లుప్తంగా

కన్నులపండువగా వెంకన్న కల్యాణం


అచ్యుతాపురం పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక

అచ్యుతాపురం: వెంకన్న నామ స్మరణతో అచ్యుతాపురంలోని పోలీస్ గ్రౌండ్ శుక్రవారం మార్మోగింది. సరిసా శ్రీను ఆధ్వర్యంలో కన్నులపండువగా వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. పలువురు వీఐపీలు స్వామి వారిని దర్శించుకున్నారు. హోమాలు, అన్నమయ్య కీర్తనలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.స్వామి వారి ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు


గుడివాడ పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ఎస్.రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోని 32 ఉన్నత పాఠశాలల్లో భారతరాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులకు బహుమతులు అందజేసినట్టు సమతా సైనిక్ దళ అధ్యక్షుడు జాన్ తెలిపారు.

గంగాదేవిపేటలో మౌలిక వసతుల కల్పనకు కృషి


అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు


మునగపాక: మూలపేట పంచాయతీ శివారు గంగాదేవిపేటలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు తెలిపారు. గంగాదేవిపేటలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 1.50 లక్షలతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేసి, మాట్లాడారు. ఉప సర్పంచ్ మొల్లేటి దేవీచంద్ర, వార్డు సభ్యులు కె.వి.ఎ. నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

30 మంది బాలికలకు సైకిళ్ల పంపిణీ


బాలికలకు సైకిళ్లను అందజేస్తున్న రమాకుమారి, గోవింద్

యలమంచిలి రూరల్: దేవదాయశాఖ సామాజిక సేవలను విస్తృతం చేస్తోంది. ఆ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక దేవదాయ అధికారులు బాలికలకు సైకిళ్ల పంపిణీ చేశారు. సత్రం నిధులతో కొనుగోలు చేసిన 30 సైకిళ్లను ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న బాలికలకు యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపుగోవింద్ గుర్రప్ప కల్యాణ మండపం ఆవరణలో జరిగిన ఓ కార్యక్రమంలో అందజేశారు. ఏటా సైకిళ్ల పంపిణీ, ప్రతిశనివారం ఉచితహోమియో వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని యలమంచిలి దేవదాయశాఖ కార్యనిర్వహణశాఖాధికారిటి.సాంబశివరావు తెలిపారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరాజు,మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు,దూది నర్సింహమూర్తి,మళ్ల కొండబాబు పాల్గొన్నారు.

మునగపాక ఎస్ఐగా ప్రసాదరావు



మునగపాక: స్థానిక ఎస్ఐగా పి.ప్రసాదరావు నియమితులయ్యారు. ఎస్ఐల బదిలీల్లో భాగంగా స్థానిక ఎస్ఐగా ఇంతవరకు సేవలందించిన మహమ్మద్‌ఆలీ షరీఫ్‌ను అనకాపల్లి టౌన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎస్.రాయవరం ఎస్ఐగా పనిచేసిన ప్రసాదరావును నియమించారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం


నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడుతున్న వీసం తదితరులు

నక్కపల్లి: భీమిలిలో శనివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యుడు లొడగల చంద్రరావులు కోరారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. మరో మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యలో ఎన్నికల శంఖారావం పూరించేందుకు, కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేసేందుకు ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభకు భారీగా నాయకులను కార్యకర్తలను తీసుకు వచ్చే బాధ్యతను అప్పగిస్తూ సచివాలయాలు, పీఏసీఎస్‌ల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్‌ఎంపీపీలు ఈశ్వరరావు, నానాజీ, పీఏఎస్ పర్సన్‌ఇన్‌చార్జి యలమంచిలి తాతబాబు, పొడగట్ల పాపారావు,ఎంపీటీసీ తిరుపతిరావు, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

174 మందికి వైద్య పరీక్షలు

మునగపాక: టి.సిరసపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. కల్వరి విమోచన మినిస్ట్రీస్ ట్రస్ట్ చైర్మన్ గుడాల కుటుంబరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి ప్రారంభించారు. శిబిరంలో 174 మంది రోగులకు వైద్యులు ఎం.ఆనంద్,వీరప్రకాష్‌లు సేవలందించారు. త్రినాథ్ పాల్గొన్నారు.

పాము కాటుతో మాజీ ఎంపీటీసీ మృతి


రాముునాయుడు మృతదేహం

ఎస్.రాయవరం: ఉప్పరాపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శానాపతి రాముునాయుడు (65) శుక్రవారం పాము కాటుకు గురై మృతి చెందారు. పొలానికి వెళ్లిన ఆయనను పాము కాటు వేయడంతో మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్‌కానిస్టేబుల్ పవన్ తెలిపారు.

సత్తా చాటిన కైలాసపట్నం క్రీడాకారులు

కోటవురట్ల: నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కైలాసపట్నానికి చెందిన బాలీబాల్ క్రీడాకారులు సత్తా చాటారు. విజేతలను మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు శాలువాలు, షీల్డ్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువసేన అధ్యక్షుడు చామంతుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సిద్ధాబత్తుల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి అభినందించారు.


ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ టోర్నీ విజేత టీమ్‌తో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

మోడల్ స్కూల్‌లో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

మునగపాక: పాటిపల్లి మోడల్ స్కూల్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. టి.సిరసపల్లికి చెందిన సేవా వికాస సంస్థ సభ్యుల సౌజన్యంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.సేవా వికాస్ సంస్థ చైర్మన్ పొలమరశెట్టి సాయిరామ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవోలు వేణుగోపాలరావు,శివనాయుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.వి.ఎస్.లక్ష్మి, సేవా వికాస్ సంస్థ సభ్యులు పొలమరశెట్టి సత్య జగ్గారావు, పొలమరశెట్టి ఆనంద్,పొలమరశెట్టి వీరప్పారావు, వాసంతి, బుద్ద దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. మోడల్ స్కూల్‌లో పదవతరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఎన్‌ఎంఎంఎస్‌లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం